


వడలి రాధాకృష్ణ

కథ

## రైలు రద్దీగా ఉంది.

**ఎంత అంటే ఆ గుమ్మంలోంచి దూసుకువస్తూన్న ఈదురుగాలి ఎదురు ద్వారం గుండా బయటకు పోలేనంత!**

**పైన ఇసుక వేస్తే కిందకు రాలినంతగా ఉంది. కాలు పెట్టలేనంతగా ప్రయాణీకులు ఆ జనరల్ బోగీలో కిటకిటలాడుతున్నారు.**

పట్టాల మధ్య ప్రతి చిన్న ఖాళీని తాకినప్పుడల్లా రైలు చక్రాలు వింత శబ్దాన్ని చేస్తున్నాయి. అవడం చార్మినార్ ఎక్స్‌ప్రెస్. కానీ చాల నీరసంగా నడుస్తోంది పాసింజర్స్ అసహనాన్ని పరీక్షిస్తూ!

ఆ ప్రతి చిన్నపాటి వైబ్రేషన్‌కి నుంచున్నవారి శరీరాలు లిప్తకాలం దగ్గరై, స్పృశించుకొని విడివడుతున్నాయి.

నందుకి అసహనంగా ఉంది. లంఖణాల బండిలో ప్రయాణం. ప్రయాణీకుల మధ్య అరుపులు లాంటి రొద. ప్రపంచంలోని ప్రతి సమస్య, ప్రతి వింత అక్కడ చర్చింపబడుతోంది.

కట్‌లెట్ అబ్బీ... బిస్కెట్స్ అమ్మీ... చాయ్‌వాలా... అందరూ అభినవ అభిమన్యుల్లా జనాల్ని తప్పించుకుంటూ తమ బిజినెస్‌లలో తామున్నారు.

ఇవేమీ పట్టడం లేదు నందూకి. చికాకు తనను కమ్మేస్తోంది. ఒక విధంగా తాను అదృష్టవంతుడే. అదే అంత రష్‌లోనూ తనకు కూర్చుందుకు సీటు దొరకడం.

'అసలు ఎప్పుడూ జనరల్ బోగీలో ప్రయాణం చేయకూడదు' అనుకుంటూనే ఉంటాడు. రిజర్వేషన్ దొరక్కబోతే తాను మటుకు ఏం చేస్తాడు?

అటు చూశాడు.

'ఎక్కడి దాకా?' పక్కనే అంటిపెట్టుకొని ఉన్న ఓ ముసలితాత అడిగాడు.

'సికిందరాబాద్' నందు నోట ఆ మాట విని ఆయన ముఖంలో ఓ చిన్న నిరాశ అలుముకొంది. బహుశా ఏ ఒంగోలు స్టేషనో అయితే తాను ఆ సీటును ఆక్రమించొచ్చన్న ఆశతో కావచ్చు.

'మరి మీరు!' అని అడుగుదామనిపించింది నందుకి.

'అమ్మో! మాటలు పొడిగిస్తే పరిచయాన్ని ప్రొలాంగ్ చేసి నెమ్మదిగా పక్కకు చేరుతాడు. మాట్లాడలేదు నందు. మౌనమే సమాధానమయింది. కళ్ళు మూసుకున్నాడు.

ట్రైన్ ఊపందుకున్నట్లుంది. రైలు శబ్దం. ప్రయాణీకుల రణగొణ శబ్దం. జుయ్‌మంటూ కిటికీలోంచి దూసుకొస్తున్న వాయు శబ్దం. అన్ని అంశాలు కలగలిసి శబ్దకాలుష్యాన్ని పెంచి పోషిస్తున్నాయి.

కళ్ళు మూసుకున్నాడు. ఏదో ఆలోచిస్తున్నాడు. అంతటి శబ్దంలోనూ ఆగని ఓ చంటిదాని ఏడుపు స్పష్టంగా వినిపిస్తోంది.

కళ్ళు తెరిచి చూశాడు.

ఆ చిన్న పిల్లనెత్తుకొని ఆపసోపాలు పడుతోంది ఆమె.

చంకన చంటిపిల్ల, మరోవైపు చిన్న బ్యాగ్, ఆ భుజానికి ఈ భుజానికి మార్చుకొని పిల్లని సముదాయించడానికి శతవిధాల ప్రయత్నం చేస్తోంది. ఒంటికాలి మీద నుంచున్న ఆమె వల్ల కావడం లేదు.

సీటు ఇస్తారేమోనని ఆశగా కూర్చున్న సీటు విజేతలవైపు చేస్తోంది. 'మాకెందుకులే!' అని ఎవరి పనుల్లో వారున్నారు. ఆమె మౌన భాషను పట్టించుకోవడం లేదు.

గుక్కపెట్టి ఏడుస్తోంది చంటిది.

ఇటు రమ్మని సైగ జేశాడు నందు. ఆమె ముఖంలో చిన్న నిశ్చింత. అటుగా జనాల్ని తప్పించుకొని అడుగు వేసింది.

పక్కనే నుంచొని ఉన్న ఇందాకటి బట్టతల తాత అదోలా ముఖం పెట్టాడు తనకు సీటు ఇవ్వలేదని.

ముగ్గురు కూర్చునే ఆ త్రీ సీటర్లో నందు నాలుగో వ్యక్తి. ఆమె ఐదు అయింది.

సీటు చివరి అంచుకు సర్దుకున్నాడు. నందు అలసటగా అన్ రెస్ట్‌గా ఉన్నాడు . చెమటలకు మొహం మీద వెంట్రుకలు తడిసి ఉన్నాయి. అమ్మాయిని పిల్లని చూసి మరింతగా ముందుకు జరిగాడు. వెనుక ఉన్న స్పేస్‌లో సర్దుకు కూర్చొంది.

ఇద్దరికీ ఇబ్బందిగానే ఉంది. సైరన్‌లా ఆ పసిపాప ఏడుస్తూనే ఉంది. లేచి నుంచున్నాడు నందు.

'అదేమిటి!' అంది ఆమె. 'సీటు నాకు కంఫర్టబుల్‌గా లేదు. మీరు అన్‌రెస్ట్‌గా ఫీలవుతున్నారు. పైగా మీ చేతిలో పాప. ఎవరో ఒకరికి సుఖంగా...'

చార్మినార్ ఎక్స్‌ప్రెస్ చలాకీగా పరుగు అందుకుంది.

జనాల్ని నెమ్మదిగా తప్పించుకొని గేట్ దగ్గరకు చేరాడు నందు. ట్రైన్‌లో పొగ తాగడం నిషేధమని తెలుసు. అయినా సిగరెట్

ముట్టించాడు.

అంతవరకు తటపటాయిస్తూన్న మరో పాసింజరు నందుని స్ఫూర్తిగా తీసుకొని తనూ జేబులోంచి సిగరెట్ ప్యాక్ బయటకు తీశాడు.

ట్రైన్ వేగం స్లో అయింది. తీరా చూసేసరికి ఒంగోలు స్టేషన్. పదిమంది వరకు దిగారు. పాతికమంది పైన ఎక్కారు.

'సార్!' ఆ అమ్మాయి పిలిచింది. అటుకేసి చూశాడు. చెయ్యి ఊపుతోంది. తన పక్కన ఖాళీ అయిన సీటును ఆఫర్ చేసింది.

ఇద్దరికీ మధ్య జాగాలో పిల్లని పడుకోబెట్టింది. ఆరోనెల పిల్ల. బొద్దుగా, ఆకర్షణీయంగా ఉంది. ఏడుపు ఎగిరిపోయింది. ప్రయాణీకుల రద్దీతో సంబంధం లేకుండా ప్రశాంతంగా పిడికిలి మూసుకొని పడుకొని ఉంది.

'మీరు ఎక్కడి దాకా!'

ఏదో ఆలోచనలో ఉన్న ఆమె అతనికేసి చూసింది.

ఆ ముఖం విషాదంలో తడిసిపోయి ఉండటం అప్పటివరకు గమనించలేదు నందు.

'ఎక్కడికి వెళుతున్నారు!'. మరోసారి అడిగాడు.

'ప్రస్తుతం హైదరాబాదు!!' ఎగురుతూన్న ఒత్తయిన కురుల్ని సర్దుకుంటూ అంది.

ఇద్దరిలో ఒక్క క్షణం నిశ్శబ్దం.

'ప్రస్తుతమా!' ఆశ్చర్యాన్ని మాటలతో మేళవిస్తూ అన్నాడు.

చాల క్షణాలు అమె నుండి జవాబు లేదు. మౌనరోదన ఆ ముఖంలో ప్రస్ఫుటమవుతోంది.

తనలోని వేదనను మరో మనిషితో పంచుకోవాలనుకుందేమో! మరలా తనే నోరు విప్పింది.

'అవును ప్రస్తుతమే! ఎంతో మోజు పడి నన్ను మనువాడాడు. కట్నకానుకలూ మావాళ్ళ నుండి దండిగానే దండుకున్నాడు. తర్వాత తెల్సింది అతనో పెద్ద శాడిస్టు అని. కారు కావాలనే వాడు, ఇంకా కట్నం కావాలనేవాడు. అన్నీ అందుకొని కారుకూతలు కూసేవాడు. తిట్టేవాడు, కొట్టేవాడు. నన్ను ఎంతగా ఇరుకున పెడుతున్నా తాళికట్టినవాడని ఇన్నాళ్ళూ మొగుడుగానే భావించాను. ఇతరులకి చెప్పుకోలేక నాలోని బాధని నాలోనే అదిమిపట్టుకున్నాను.

ఇది పుట్టిన తరువాత ఇక పుట్టింటి నుండి రావద్దని తెగేసి చెప్పాడు' చెప్పుకుపోతోంది ఆమె.

సాటి ప్రయాణీకురాలు స్థాయి నుండి ఎదిగి, కొంత జాలిని, ఆత్మీయతను సంతరించిపెడుతున్నాయి నందులో ఆమె మాటలు.

'ఆరు నెలలు ఉంచుకొని కన్నవాళ్ళు చేతులు కడిగేసుకున్నారు. మొగుడితో కాపురానికి పొమ్మన్నారు. వాడుండే తిరుపతికి కాకుండా హైదరాబాద్‌లో నా ఫ్రెండ్ సుజాతను ఆశ్రయించడానికి పోతున్నాను. నా జీవితాన్ని నాకిష్టమైన రీతిలో మలుచుకొనేందుకు వెళుతున్నాను'.

'అయామ్ సారీ!' అనడం మినహా ఏమీ మాట్లాడలేకపోయాడు నందు.

తన గురించి చెప్పుకుపోతోంది. చిన్నతనం ఎంత ఆనందంగా గడిచిందీ...చదువు సంధ్యల్లో ఎంతగా రాణించిందీ... మొగుణ్ణి తాను ఎంతగా వలచిందీ... అతను మరెంతగా వంచించిందీ...అన్నీ ఏకరువు పెడుతోంది. చెబుతున్న ఆమె నోట మాటలు బొంగురుబోయి ఉన్నాయి.

'ఆడదాన్ని హింసించే విషయాలని పేపర్లో చదివి ఎగ్జాగరేటెడ్‌గా ఫీలయ్యేవాణ్ణి. ముఖతః వినడం ఇదే మొదటిసారి.

తన గురించి చెప్పుకుపోతోంది. చిన్నతనం ఎంత ఆనందంగా గడిచిందీ... చదువు సంధ్యల్లో ఎంతగా రాణించిందీ... మొగుణ్ణి తాను ఎంతగా వలచిందీ... అతను మరెంతగా వంచించిందీ... అన్నీ ఏకరువు పెడుతోంది. చెబుతున్న ఆమె నోట మాటలు బొంగురుబోయి ఉన్నాయి.



'.............'

'సరే! మీ ఫ్రెండ్ దగ్గరకెళ్ళి ఏం చేద్దామనుకుంటున్నారు!!'

'స్వతంత్ర జీవనం. నా చదువుకు దగ్గర ఉద్యోగం రాదంటారా!' పక్కనే ఉన్న బ్యాగ్‌లోని సర్టిఫికెట్స్ తీసి చూపిస్తూ అంది.

'బి.యస్సీ. కంప్యూటర్స్. మంచి మార్కులు' మెచ్చుకోకుండా ఉండలేకపోయాడు.

ఆమెకేసి చూశాడు. పాతిక సంవత్సరాలలోపు వయసు. అప్పుడే నరకాన్ని అనుభవిస్తోంది పాపం.

క్రమంగా ఆ మాటలు ఆత్మీయతను అధిగమించి అనుభూతిని కల్గజేస్తున్నాయి. మనిషిలో నిజాయితీ. భవిష్యత్తు పట్ల ఆశావహ దృక్పథం. సమస్యల్ని అధిగమించేందుకు దృఢచిత్తం. ఆమెలో అతనికి నచ్చిన అంశాలు.

'హైదరాబాద్‌లో ఓ కార్పొరేట్ కంపెనీలో మంచి పొజిషన్‌లో ఉన్నాను. ఇన్‌కేస్ ఇఫ్‌యు నీడ్ ఎనీ హెల్ప్, ప్లీజ్ గివ్‌మీ ఎ రింగ్' స్టేషన్‌లో దిగుతున్నప్పుడు విజిటింగ్ కార్డు చేతిలో పెడుతూ అన్నాడు నందు.

** ** **

హఠాత్తుగా ఫోన్ చేసింది జాగృతి.

ఒక్క క్షణం అర్థం కాలేదు నందుకి. అయినా ఆ గొంతు గుర్తే! మొన్నటి చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌లో తారసపడిన అమ్మాయి ఆమె.

'సార్‌కి గుర్తున్నానా!' జాగృతి మాటలలోని నిరాశ స్పష్టంగా తెలుస్తోంది నందకుమార్‌కి.

ఓ విధంగా మర్చిపోయాడు.

'మీ విజిటింగ్ కార్డు నాకీ మహానగరంలో మిమ్మల్ని ఓ ఆత్మబంధువుని చేసింది...'

జాగృతి మాటలలోని ఆర్తి అతన్ని కరిగించివేస్తోంది.

'సుజాత నా స్నేహితురాలు మంచిదే. బాగానే చూసుకుంటోంది. కానీ దాని భర్త వెకిలిచేష్టలు భరించలేకుండా ఉన్నాయి. కల్పించుకు మాట్లాడటం... నీకు నేనున్నాననడం... సినిమాలకు, షికార్లకు రమ్మనమని చాటుగా గొడవ చేయడం చాల వికృతంగా తోస్తున్నాయి. అందుకే సెపరేట్‌గా మియాపూర్‌లో ఫ్లాట్ రెంట్‌కి తీసుకొని షిఫ్టు అయ్యాను. ఇప్పుడు మీకోసం... మీ హెల్ప్‌కోసం ఎదురు చూస్తున్నాను. తప్పక వస్తారు కదూ!'

** ** **

ఆ రెంటెడ్ ఫ్లాట్ చాల బ్యూటిఫుల్‌గా ఉంది. నెలకు మూడు వేల రూపాయల వరకు అద్దె ఉండొచ్చు.

ఆమె తెగువ, ధైర్యం, ఒంటరిపోరాటానికి ఆశ్చర్యపోయాడు నందు.

'మిస్టర్ నందకుమార్జీ! ఈ మహానగరంలో నాకో ఉద్యోగం కావాలి. అదీ మీ ద్వారా. నా కాళ్ళమీద నిలబడడంకోసం. నా పిల్లను బతికించుకోవడం కోసం' పాపను అలంకరిస్తూ అంది ప్రాధేయపూర్వకంగా.

ఓ ఆడదాని అభ్యర్థనని చాలమంది మగవాళ్ళలాగే తానూ కాదనలేకపోయాడు.

తన ఆఫీసులో జాబ్ ఎరేంజ్ చేస్తానన్న హామీ జాగృతికి కొండంత ఆత్మస్థైర్యాన్ని అందిస్తోంది.

'నా గురించి అన్నీ తెలుసు మీకు. మీ గురించి నేను తెలుసుకోవాలనుకోవడం తప్పు కాదనుకుంటాను'.

'యస్...మాది మదనపల్లి. నాయన ఆరుగురు సంతానంలో నేను పెద్ద కొడుకును. మధ్య తరగతి కుటుంబం. నాన్న బొటాబొటీ సంపాదన. ఎప్పుడో కరిగిపోయిన తాతల నాటి ఆస్తిపాస్తులు. కుటుంబ బరువు బాధ్యతలు, తమ్ముళ్ళ చదువులు, అక్కయ్యల పెళ్ళిళ్లు, తల్లిదండ్రుల అనారోగ్యం...'



పక్కనే ఉన్న అద్దంలో తన ముఖం చూసుకుంటూ అన్నాడు. ముప్పై అయిదులోపు వయసులోనే కొద్దిగా జుట్టు నెరుస్తున్నట్లుంది నందకుమార్‌కి. అక్కడక్కడ తెల్లవెంట్రుకలు దర్శనమిచ్చి వెక్కిరిస్తున్నాయి.

'మరి పేరెంట్స్ ఎక్కడ ఉంటారు!'

'అమ్మా, నాన్న, చెల్లాయి నా దగ్గరే ఉంటారు'.

'అంటే అంతులేని కథ సిన్మాలో జయప్రద పాత్రకి మీరు మేల్ వర్షన్ అన్నమాట' నవ్వుతూ అంది.

'మీరు చెప్పిన తర్వాత గాని నా జీవితానికి ఓ పోలిక ఉంటుందని గుర్తుకు రాలేదు.

మొదట్లో చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ... క్రమంగా ఇప్పుడు ఇలా ఇక్కడ స్థిరపడ్డాను' చెప్పుకుపోతున్నాడు నందు.

శ్రద్ధగా వింటోంది జాగృతి. ప్రస్తుతం తనకు దొరికిన ఒకే ఒక్క ఆధారం నందు.

'ఉద్యోగంలో చేరబోయేముందు పాపను బేబీ కేర్ సెంటర్‌లో జాయిన్ చేయాలి!'

'ఆ ఏర్పాటూ నేను చేస్తాలెండి...'

** ** **

క్రమంగా వారిమధ్య ఇంటిమసీ పెంపొందింది.

స్నేహం...ఆనందం....అనురాగం....ఆత్మీయత... అభిమానం...అభినందన... క్రమేపీ అవన్నీ ఆకర్షణగా రూపాంతరం చెందుతున్నాయి. అప్పుడప్పుడు ఇద్దరూ ఒక అడుగు ముందుకు వేద్దామనుకుంటూనే ఉన్నారు. కానీ తమ స్నేహం చెదిరిపోతుందేమోనని దూరంగా జరిగేవారు.

జాగృతి తోటి ఆ ఆకర్షణ నందుకి చాల బాగుంది. బాగుంది అనడంకన్నా బహు పసందు అనడం సబబు. విరబూసినట్లుండే ఆ నవ్వు, వెన్నెల్ని కురిపించే ఆమె చూపులు... ఒక్క మాటలో చెప్పాలంటే అభిమాన ధారల్ని కురిపించే అమృతవర్షిణిలా అనిపిస్తోంది అతనికి.

ఇక జాగృతి
వైపు నుండి చూస్తే
ఒంటరి జీవనానికి కొండంత
ఆలంబన అయి ఆదుకుంటున్నాడు
నందు. హద్దులు దాటని వ్యక్తిత్వం.
పరిచయమై మూడు నెలలే అయినా
తనకోసం ప్రాణం ఇచ్చే అతని నైజంతో
ఎంతగానో సేద దీరుతోందామె.
మంచితనానికి మరోపేరులా ఆమె
ఆలోచనల్లో
అలరారుతున్నాడు.

మొదటిసారి రైలులో చూసినప్పటికి ఇప్పటికి కొన్ని నెలల్లో జాగృతిలో ఎంత మార్పు! నిజం...ఆమె భర్త చాల దురదృష్టవంతుడు. లేకపోతే ఇంత మంచి అమ్మాయితో అలా శాడిస్టులా బిహేవ్ చేయడం ఏమైనా అర్థం ఉందా!!'

ఏది ఏమైనా జాగృతి మానసికంగా కోలుకొని మామూలు ఆడదానిలా నవ్వుతూ తుళ్ళుతూ తనతో మనసు విప్పి మాట్లాడటం నిజంగా అద్భుతంగా తోస్తోంది నందుకి.

ఇక జాగృతి వైపు నుండి చూస్తే ఒంటరి జీవనానికి కొండంత ఆలంబన అయి ఆదుకుంటున్నాడు నందు. హద్దులు దాటని వ్యక్తిత్వం. పరిచయమై మూడు నెలలే అయినా తనకోసం ప్రాణం ఇచ్చే అతని నైజంతో ఎంతగానో సేద దీరుతోందామె. మంచితనానికి మరోపేరులా ఆమె ఆలోచనల్లో అలరారుతున్నాడు.

ఆరోజు ఉదయం కేజువల్‌గా నందు దక్కన్ క్రానికల్ పేపరు తిరగేస్తున్నాడు. ఆ పేజీ దగ్గర చూపులు నిలిచిపోయాయి. ఆ ప్రకటన చదివాడు... చదివాడు... మరలా చదివాడు. ఒక్కసారి ఆనందం ఆవిరైపోయింది. ముఖంలోని చిరునవ్వు చెదిరిపోయింది. వ్యథతో శరీరం వివర్ణమయింది.

మూడీగా వచ్చిన నందును చూస్తే విషయం అర్థం కాలేదు జాగృతికి. ఎప్పుడూ పకపకా నవ్వుతూ పలకరించే మనిషి ఇలా ఉలుకూ పలుకూ లేకుండా ఉండటం...!

'ఏమై ఉంటుందబ్బా!' తనూ నవ్వబోయింది.

'ఎందుకు నన్నిలా మోసం చేశావ్!' తీవ్రంగా అరుపులాంటి స్వరంతో అన్నాడు.

విషయం అర్థం కాలేదు జాగృతికి.

చెమటతో తడిసిపోయిన అతని ముఖాన్ని తన చీరచెంగుతో తుడవబోయింది. చేయి పక్కకు నెట్టేశాడు. ఆ నెట్టడంలో నందు చేతిలోని పేపరు ఆమె ముఖానికి తగిలింది.

'ఆ పేపరుకి అతని అసహనానికి ఏమైనా సంబంధం ఉందా?' ఒక్కక్షణం ఆ ముఖంలోకి చూసి పేపరు అందుకొంది.

'ఇదేమిటి?' తను చూసిన ప్రకటన చూపిస్తూ అడిగాడు తీవ్ర స్వరంతో.

ఒక్కసారి చూసింది 'అవును ఇది నా ఫోటోలాగే ఉంది!'

'లాగూ కాదు...చొక్కా కాదు. నువ్వు చేసిన మోసం!'

ఆ ప్రకటనని నందుని మార్చి మార్చి చూసింది. అలా చూడటంలో జాగృతి పెదాలమాటు ఓ చిరునవ్వు తళుక్కుమంది.

'ఆ నవ్వుకు అర్థం ఏమిటో... అయినా ఆడదాని నవ్వుకు అర్థాలు వేరుగా ఉంటాయి'.

ఈసారి పకపకా నవ్వుతోంది. అసహనం ఎక్కువవుతోంది అతనిలో. ఆ నవ్వు చివర ' ఓ చిన్న సరదా!' జాగృతి అన్నమాట అర్థం కాలేదు నందుకు.

'మీకు అర్థం కాదులే!' అంటూ నందు జుట్టులో తన మునివేళ్ళను పోనిచ్చి ఆ గిరజాలను చిందరవందర చేసింది.

ఎందుకో ఆనాడు చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌లో మిమ్మల్ని చూడగానే ఓ చిన్న అబద్ధం చెప్పాలనిపించింది.

నా భర్త శాడిస్టు అని, తిట్టికొట్టి హింసలు పెట్టి మా పుట్టింటికి పొమ్మన్నాడని ఓ మూడు నెలలబాటు ఓ సరదా నాటకం ఆడాను. పూనేకి నా భర్త ప్రమోషన్ కోసం ట్రైనింగ్‌కి వెళ్ళాడు.

అది ఇప్పుడు పూర్తయింది. శుభాకాంక్షలు చెబుతూ పేపరుకి నేనిచ్చిన ప్రకటన అది.

మీతో కొన్ని క్షణాలు, మరికొన్ని సమయాలు నిజంగా భయపడ్డాను కూడ. మీ తీయని మాటతీరు, ఆత్మీయతను పంచే పలకరింపు, దగ్గరితనం గుండెల్లో ఫీలై ఒన్స్‌ఫర్ ఆల్ నా భర్తనే త్యజిస్తానేమోనని భయమూ వేసింది. ఇది మాత్రం నిజం సుమా!

కానీ శివ... అంటే నా భర్త వదులుకోదగ్గ మనిషి కాదు!' చెప్పుకుపోతోంది జాగృతి.

బయట నుండి కాలింగ్‌బెల్ మోగింది. అటువైపు చూశాడు నందు. నవ్వుతూ వెళ్ళి తలుపు తీసింది జాగృతి. ఎదురుగా శివ.

'సీ నందూ... మీట్ మై లైఫ్‌పార్టనర్ మిస్టర్ శివానంద్!'

'సారీ నందకుమార్ జాగృతి మిమ్మల్ని ఇబ్బంది పెట్టలేదు కదా!'

చేయి కలుపుతూ అన్నాడు శివ.

అయోమయంగా ఉంది నందకుమార్‌కి.

'మీ గురించి మీ జెంటిల్‌నెస్ గురించి నాకు రోజూ పూనేకి ఫోన్‌లో చెప్తూనే ఉంది. నేను ఓ మూడు నెలల ట్రైనింగ్ కోసం పూనే వెళ్ళాల్సి వచ్చింది. అప్పటివరకు సుజాత అని మా కొలీగ్ ఇంట్లో జాగృతిని ఒదిలి వెళ్ళాను.

అయినా ఈమెకు ఇటువంటి పిచ్చి పిచ్చి సరదాలు చాల ఉన్నాయ్. బట్ షి ఈజ్ ఎ లవ్‌బుల్ క్రియేటర్'.

ఆ ముగ్గురిలోని ఆత్మీయ భావనలతో సమయమంతా సరదాగా గడిచిపోయింది.

** ** **

ప్లాట్‌ఫాం మీదకు రైలు వచ్చి ఆగింది. రిజర్వేషన్ చార్టులో పేర్లు కన్‌ఫాం చేసుకొని లగేజీ తీసుకొని బోగిలోకి ఎక్కారు జాగృతి, శివానంద్.

'జాగృతీ! జాగ్రత్త మరల జనరల్ కంపార్టుమెంటులో... ఏడుపు ముఖంతో జర్నీ చేసేవు!' నవ్వుతూ అన్నాడు నందకుమార్.

కదలడానికన్నట్లు ట్రైన్ కూతవేసింది. ఆమె చేతిలోని పాపను భర్తకు ఇచ్చింది జాగృతి. రైలు చిన్నగా కదులుతోంది.

ఒక్కసారి ప్లాట్‌ఫాం మీదకు దిగి నందుకు దగ్గరగా వచ్చి అంతమంది ముందూ అతని నుదిటి మీద ముద్దు పెట్టుకొని 'చెరిపేసుకోకు' అని చెవి దగ్గర గొణిగి చటుక్కున రైలు ఎక్కేసింది నవ్వుతూ.

'బై' అంటూ జాగృతి శివ చేతులు ఊపుతున్నారు.

రైలు వెళ్ళిపోతోంది. రైలులో ఉన్నవాళ్ళూ వెళ్ళిపోతున్నారు. కనుచూపు మేర వరకూ టాటా చెబుతూనే ఉన్నాడు నందు.

ఒకింత భారమైన ఊహతో వెనక్కి తిరిగాడు.

ఎదురుగా తులసి నవ్వుతోంది.

'డాడీ...! పాప ప్రణతి వచ్చి నందూ చేతుల్లో వాలిపోయింది. ఐదేళ్ళ తన కూతుర్ని ప్రేమగా దగ్గరకు తీసుకున్నాడు.

**ఒక్కసారి ప్లాట్‌ఫాం మీదకు దిగి నందుకు దగ్గరగా వచ్చి అంతమంది ముందూ అతని నుదిటి మీద ముద్దు పెట్టుకొని 'చెరిపేసుకోకు' అని చెవి దగ్గర గొణిగి చటుక్కున రైలు ఎక్కేసింది నవ్వుతూ.**

'డాడీ స్టేషన్‌కి రారని, ఆఫీసు తప్ప మీకు ఇంకేమీ తెలీదని అది... కాదు వస్తారని నేను పందెం వేసుకున్నాం రైలులో!' నవ్వుతూ చెప్తోంది తులసి కూతురు వైపు చూస్తూ.

'అవును మినార్ ఎక్స్‌ప్రెస్‌కే కదూ తులసీ, ప్రణతి వచ్చేది!' అప్పటికి కాని భార్య వస్తున్న సంగతి గుర్తుకు రాలేదు నందుకి.

ఆ తర్వాత జాగృతిని, శివని ఉద్దేశించి లెటర్ రాశాడు నందు.

**మీకు... అంటే నా వారికి!**

నందు రాయునది. మొదటి నుంచి ప్రేమించి పెళ్ళి చేసుకోవాలని, ప్రేమించిన మనిషితో చెట్టాపట్టాలేసుకొని హనీమూన్‌కి తిరిగిరావాలని... అక్కడ వర్షంలో తడవాలని... వెన్నెల దారుల్లో నడవాలని, కలిసి సంగీతాన్నీ, సాహిత్యాన్నీ అనుభవించాలని చిత్రమైన కోరిక నాకు'.

నవ్వుకుంటున్నారు కదూ! అవును నేనో చిత్రమైన మనిషిని. అనుకున్నవన్నీ ఖచ్చితంగా జరిగి తీరితే మనం మనుషులెందుకవుతాం. భగవంతుడవుతాం తప్ప.

అది నాకు ఇష్టమో లేక పెద్దవాళ్ళకోసమో చెప్పలేను. మావ కూతుర్ని మనువాడవలసి వచ్చింది. తులసి మంచి పిల్ల. అందమైన ప్రణతికి జన్మనిచ్చి నాకు తండ్రి హోదా కల్పించింది.

ఓ పెద్ద కంపెనీలో ఎగ్జిక్యూటివ్ హోదాలో ఉన్నా రైలు ప్రయాణాల్లో జనరల్ బోగీలనే ఎందుకు ప్రిఫర్ చేస్తానో తెలుసా... ఎందరో తెలియని మనుషుల మధ్య ప్రయాణం..ఆ కాసేపు వారితో మమేకమవడం నాకు ఇష్టం కాబట్టి.

ఆనాడు నీ కథ వినగానే నీతో కొన్నాళ్ళు ఆ స్నేహాన్ని, అభిరుచుల్ని కలబోసుకు తిరగాలని అభిలషించాను. పెళ్ళి అయిందని తెలిస్తే మనమధ్య ఆ దగ్గరతనం ఉండదనే ఉద్దేశంతో ఓ చిన్న అబద్ధం ఆడాను.

మన ఈ స్నేహానికి ఏ మాలిన్యమూ అంటలేదని, ఇకమీదట అంటదనీ అనుకుంటున్నాను.

- మీ నందు

# దాట్ల దేవదానం రాజుకు కలైమామణి అవార్డు



**పాం**డిచ్చేరి ప్రభుత్వం 2003 సంవత్సరానికి ఇచ్చే కలైమామణి అవార్డుకు ప్రముఖ కవి, రచయిత దాట్ల దేవదానం రాజు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయనకు అక్కడి డైరెక్టరేట్ ఆఫ్ ఆర్ట్ అండ్ కల్చర్‌కు చెందిన డైరెక్టర్ ఎన్.సుమతి నుండి సమాచారం అందింది. అవార్డు కింద బంగారు పతకం, సర్టిఫికెట్‌తో రూ.10,000 నగదు బహుమతి ఇవ్వనున్నారు. 1954 మార్చి 20న జన్మించిన దేవదానం రాజు పిల్లంకలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. 1999లో 'జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి'గా, 2000లో 'రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడి'గా అవార్డులను అందుకున్నారు. ఆయన కవితా సంకలనాలు 'మట్టి కళ్లు'కు ఆంధ్ర సరస్వతీ సమితి అవార్డు (2003), 'వనరాణి కాలం' (1997) సరసం అవార్డులు లభించాయి. 'గుండె తెరచాప' (1990), 'దాట్ల దేవదానం కథలు' (2002), 'ముద్ర బల్ల' (2004) దీర్ఘ కవిత పుస్తకాలుగా వచ్చాయి.

# నేనెవర్ని...?

ఇంట్లో పిలక లేకుండా
టెంకాయ కొట్టే నేను
సేన్లో పిలకతో కొడతాను..

ఇంట్లో తురకం మాట్లాడే నేను
బయట ఇంకో భాషను-
నాలుకమీదికి తెచ్చుకుంటాను..

ఇంట్లో 'ఖురాన్ని' పూజించే నేను
బళ్లో 'గజేంద్రమోక్షం' పాఠాన్ని
వల్లె వేస్తాను..

ఇంట్లో 'కల్మా' చదవకుండా
గుడ్డు తినని నేను
కొండయ్య హోటల్లో-
'ఆమ్లెట్' వేయించుకొని తింటాను..

ఇంట్లో 'అల్లా'ను ఆరాధించే నేను
'ఆంజనేయస్వామి' గుడి ముందు
పూలమ్ముకొని బతుకుతాను...

- ఇంతకీ నేనెవర్ని
హిందువునా? ముస్లిమునా?

- వేంపల్లె షరీఫ్

**తెల్లమచ్చలు**

చికిత్స ప్రారంభించబడిన 20 గంటల్లోనే రంగుమారడం ఆరంభమవుతుంది. వెంటనే 100% గ్యారంటీ. పూర్తిగా నయమవుతుంది. అత్యవసర చికిత్సకు వైద్యాజీకి నేరుగా వ్రాయండి లేదా 15 రోజుల మందును ఉచితంగా పొందండి.

**లైంగిక వ్యాధులు**

స్వప్న స్కలనం,శీఘ్రస్కలనం, అంగం చిన్నదిగా, సన్నగా లేదా వంకర తిరిగి ఉండడం వంటి వాటితో బాధ పడుతుంటే 100% గ్యారంటీడ్ చికిత్స కోసం వ్రాయండి లేదా 15 రోజుల మందు ఉచితంగా పొందండి. ఆర్గాన్ డెవలపర్ యంత్రం కూడా ఇక్కడ లభించును. దాని విలువ రూ. 450/-లు. ఆర్గాన్ మర్దనా ఆయిల్ ఈ యంత్రంతో ఉచితం.

ADDRESS: VAIDYA SURYA PRAKASH(H3)
P.O: KATRI SARAI (Gaya)
Ph.No. 06112-289413, 289352.
Mob.Ph: 09431025437.